# హెబ్రీయులకు వ్రాసిన పత్రిక

# విశ్వాసమును కాపాడుకోవడము

## పరిచయము :

ఈ రోజులలో చాలా మంది క్రైస్తవులుగా చెప్పుకుంటున్నారు, కాని వారి నమ్మకాలు వారి జీవనశైలి వలె వైవిధ్యముగా ఉన్నాయి. క్రైస్తవుడిగా ఉండడము అంటే ఏమిటి? మనము క్రైస్తవ మతము యొక్క మూలానికి తిరిగి వెళ్లి, క్రీస్తు శిష్యుల యొక్క జీవితాలను మరియు వారు శిక్షణ పొందిన తీరును పరిశీలిస్తే, దేవునితో స్పష్టమైన మరియు అన్యోన్యమైన సహవాస సంబంధాలను చూస్తాము. ఇతరులకు సేవ చేసే జీవితము, సన్నిహిత సంబంధాలు కలిగిన సమాజము, ప్రార్థన మరియు ఆరాధన పట్ల అంకితభావము మరియు వారిలో ఆత్మ శక్తి ద్వారా రూపాంతరము నొందిన పరివర్తనను మనము గమనిస్తాము. ఈ తొలినాటి విశ్వాసులందరూ క్రైస్తవ మతము యొక్క లోతైన మరియు అత్యున్నతమైన వాస్తవికతను బట్టి, యేసుక్రీస్తు స్వయముగా, దేవుని కుమారుడు, ప్రజల యొక్క రక్షకుడు మరియు అన్ని దేశాల ప్రభువుగా అంగీకరించారు. క్రైస్తవ మతాన్ని క్రీస్తు యొక్క నిజమైన జ్ఞానము లేకుండా అర్థము చేసుకోలేము మరియు ఆయనతో అన్యోన్యమైన సహవాసము లేకుండా జీవించలేము. ఎందుకంటే యేసు క్రీస్తు భూమిపై పరిపూర్ణ దేవుడిగా మరియు అదే సమయములో పరిపూర్ణ మానవుడిగా పరిచర్య చేశాడు. అతను ధర్మశాస్త్రము యొక్క అవసరాలను సంపూర్ణముగా నెరవేర్చాడు, మన తరపున తనను తాను ప్రాయశ్చిత్తముగా చేశాడు, తద్వారా ఆయన మనలను రక్షిస్తున్నాడు మరియు మనలను దేవుని సన్నిధిలోకి తీసుకురావడానికి మధ్యవర్తిత్వము చేయుచున్నాడు. బహుశా మనము మెస్సీయ అయిన యేసు క్రీస్తు గురించిన లోతైన అవగాహన మరియు అతని ఉనికి గురించిన వ్యక్తిగత జ్ఞానము కోరుకుంటాము. హెబ్రీయుల పుస్తకము రెండింటి యొక్క రహస్యాన్ని వెలికితీసి, నిజమైన దేవుడితో మరింత అన్యోన్యమైన సహవాసమువైపు మనలను నడిపిస్తుంది, అదేరకమైన అన్యోన్యమైన సహవాసమును మన ముందు వెళ్ళిన పరిశుద్ధులు యేసు క్రీస్తుతో పంచుకున్నారు.

## గ్రంథకర్త :

హెబ్రీయుల పుస్తకము దాని కూర్పు మరియు శైలిలో ఒంటరిగా నిలుస్తుంది, కానీ ఇది తెలియని రచయితతో ఉన్న క్రొత్త నిబంధన పుస్తకము. కొందరు యూదుల ఆచార వ్యవస్థను తెలిసిన లేవీయుడైన బర్నబా అని సూచిస్తున్నారు. బర్నబా అనే పేరుకు "ప్రోత్సాహము" అని అర్థము, ఎందుకంటే ఇది అతని జీవితము మరియు హెబ్రీయుల పుస్తకము ప్రధానముగా ప్రోత్సాహములో ఒకటి (అపొస్తలుల కార్యములు 4:36, 13: 2). మరికొందరు అపొల్లో లేదా అతని ఉపాధ్యాయులు ప్రిస్కిల్ల మరియు అకులను సూచించారు (అపొస్తలుల కార్యములు 18: 24-26). ఈ రోజు చాలా మంది క్రైస్తవులు కలిగి ఉన్న అత్యంత ప్రజాదరణ పొందిన అభిప్రాయము ఏమిటనగా, అపొస్తలుడైన పౌలు రచయిత అని, కానీ ఆ విషయము దేవునికి మాత్రమే తెలుసు!

**ప్రేక్షకులు** :

ప్రత్యక్ష సాక్షుల సాక్ష్యము ప్రకారము యూదుల మతాన్ని విడిచిపెట్టి క్రీస్తుయందు విశ్వాసముంచుటకు వచ్చిన యూదులైన విశ్వాసులకు హెబ్రీయుల పత్రిక వ్రాయబడినది. ఈ ఆది విశ్వాసులు సువార్త కోసము చాలా బాధపడ్డారు, చాలామంది హింసల కారణముగా యెరూషలేము నుండి పారిపోయారు, కాని వారి విశ్వాసమును విడిచిపెట్టి యూదుల మతానికి తిరిగి వచ్చే ప్రమాదము ఉన్నది. వారికి చాలా ప్రశ్నలు మరియు కొన్ని సందేహాలు ఉన్నాయి. భయము, అజ్ఞానము, ఆధ్యాత్మిక అపరిపక్వత మరియు కఠినమైన హింస కారణముగా, ఈ క్రైస్తవులలో కొందరు సందేహాస్పదముగా మరియు బలహీనమైన ఇష్టముతో విశ్వాసమును కొనసాగిస్తున్నారు. అదనముగా, పవిత్ర రోజులు, దేవాలయ బలులు, యాజకత్వము మరియు సబ్బాతు దినము వంటి యూదా సాంప్రదాయాల భవిష్యత్తు గురించి వారు అనిశ్చితముగా ఉన్నారు. యేసు ఎవరో మరియు ఆయన వారి కొరకు ఏమి సాధించాడనే దానిపై వారికి చాలా స్పష్టత అవసరమై యున్నది. వారు క్రీస్తు నెరవేర్చిన కార్యమునకు మరియు పాత నిబంధన లేఖనాల నెరవేర్పుకు మధ్య ఉన్న సంబంధాన్ని అర్థము చేసుకోవాలి. చివరగా, వారు ఎదుర్కొంటున్న పరీక్షల కన్నా యేసు పట్ల భక్తి నిజముగా గొప్పదని వారికి ఋజువు అవసరమై ఉన్నది. హెబ్రీయుల పత్రిక యూదా ప్రజలకు ఈ ముఖ్యమైన విషయాలను స్పష్టము చేసినది, మన పరిపూర్ణ ప్రధాన యాజకుడైన యేసు యొక్క ఆధిపత్యాన్ని మరియు ప్రాయశ్చిత్తమును (అన్ని కాలములకు సరిపోయే ఒకే ఒక ప్రాయశ్చిత్తము) ఎత్తిచూపినది.

**రచనాకాలము** :

హెబ్రీయుల పత్రిక ఎప్పుడు వ్రాయబడినది? ఈ పుస్తకానికి ఒక ఖచ్చితమైన తేదీని కేటాయించలేము కాని ఇది AD 95 కి ముందు వ్రాయబడినదని చాలా మంది అంగీకరిస్తున్నారు. స్థలము కూడా తెలియదు. హెబ్రీ 13:24 ఇటలీలో ఉన్నవారి నుండి శుభాకాంక్షలు పంపుతున్నందున రోమ్ ఒక బలమైన అవకాశముగా ఉన్నది. సినగోగు మరియు అభివృద్ధి చెందుతున్న క్రైస్తవ వర్గాల మధ్య విస్తృత దూరము ఉన్న సమయములో ఈ పత్రిక వ్రాయబడినదనేది ఖచ్చితముగా చెప్పవచ్చును.

హెబ్రీయుల పత్రికలో చాలా హెచ్చరికలు ఉన్నాయి. కొందరు సమస్యలను నివారించడానికి ఇతర విశ్వాసులతో సహవాసము చేయడము మానేశారు. వారు తమ విశ్వాసముతో బాగుగా ప్రారంభించారు, కానీ వెనక్కి తగ్గిపోతున్నారు (5:11, 6: 1). కొందరు తాము ఒకసారి వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొని (2: 1) పోయే ప్రమాదము ఉన్నది. ఆత్మీయ పరిపక్వతలో పెరుగుటకు బదులుగా (5:12) వారు "పాపమువలన కలుగు భ్రమచేత హృదయములను కఠినపరచు కొనుచున్నారు" (3:13) మరియు వారి ధైర్యమును విడిచి పెట్టే ప్రమాదము ఉన్నది (10:35). కొందరు బహిరంగ అవమానాన్ని ఎదుర్కొన్నారు, మెస్సీయపై ఉన్న విశ్వాసము యొక్క సాక్ష్యము కొరకు హింస, జైలు శిక్ష మరియు ఆస్తి నష్టము కూడా అనుభవించారు (10: 32-34). వారియొక్క నమ్మకము కారణముగా వారు వారి కుటుంబాల నుండి నలిగిపోయి ఉండవచ్చును. వారికి భౌతిక భద్రత మరియు గుర్తింపు లేదు, కాబట్టి వారు ఇళ్లలో కలుసుకున్నారు. వారు అన్నివైపుల నుండి ఇబ్బంది పడుచూ, ప్రతి దశలో మరియు ప్రతి వైపు నుండి సవాలు చేయబడుచున్నారు.

ఈ దినములలో కూడా ఇలాంటి విషయాలను మనము చూస్తున్నాము. ఈ ప్రపంచము పరధ్యానమును, ఒత్తిడిని మరియు బాధలను తెస్తుంది, ఇవి అన్నియు యేసు తన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై మన విశ్వాసాన్ని నొక్కి చెబుతుంది. యేసును నమ్మిన వ్యక్తిగా జీవితము చాలా కష్టముగా ఉన్నదా? మీ విశ్వాసములో మీరు నిరుత్సాహపడ్డారా? క్రీస్తులో, మనము

అనిశ్చిత మరియు కష్ట సమయాల్లో జీవిస్తున్నప్పుడు మనము సమాధానము మరియు ఆనందముతో ఉంటామని హెబ్రీయుల పత్రిక మనకు బోధించు చున్నది.

**నేపథ్యము** :

హెబ్రీయుల పత్రిక మొత్తము యొక్క నేపథ్యము విశ్వాసము. హెబ్రీయుల పత్రిక యొక్క మొదటి పది అధ్యాయాలు క్రీస్తు మన విశ్వాసమునకు లంగరు మరియు ముఖ్యము అనే విషయమును తెలియజేయుటను గూర్చి చెప్పుచున్నది. మనము యేసుక్రీస్తుపై దృష్టిని కేంద్రీకరించి, ఆయన ఎవరో, అతని యొక్క స్వభావము మరియు లక్షణాల కొరకు ఆయనను చూస్తే, మనము బలముగా మరియు దృడముగా ఉంటాము ఎందుకనగా ఆయనను మనము నమ్మడము మరియు తెలుసుకోవడము మనకు భద్రముగా ఉంటుంది. మన జీవితానికి కేంద్రముగా మనకు ఏదియును ఉన్నప్పటికీ, క్రీస్తు మాత్రమే మంచివాడు! యేసు క్రీస్తు ఇతర నాయకులు, వ్యవస్థలు మరియు మత విలువలు వంటి అన్నింటిపై గొప్ప వాడిగా ఉన్నాడు. యేసు క్రీస్తు దేవుని పరిపూర్ణతయై, పాపమునకు సంపూర్ణమైన మరియు అంతిమ ప్రాయశ్చిత్తముగా, దయగల మధ్యవర్తిగా  మరియు నిత్యజీవానికి ఏకైక మార్గముగా ఉన్నాడు.

11-13 అధ్యాయములలో, విశ్వాసము మనకు నిర్వచించబడింది, “విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది.” మరియు మనకు ముందు వెళ్ళిన మన పితరుల, విశ్వాస వీరుల గురించి మనకు సమీక్ష ఇవ్వబడినది. ఈ రోజుల మాదిరిగానే వీరు కూడా సాధారణ పురుషులు మరియు మహిళలు, కాని వారి విశ్వాసమునకు మనము భయపడుతున్నాము. వారు దేవుని వాగ్దానాలను పట్టుకున్నారు. వారు మానవ బలహీనతలలో కూడా వారు దేవుణ్ణి అనుభవించారు, వారు యేసుతో అన్యోన్యమైన సహవాస జీవితములోనికి లోతుగా వెళ్ళారు. వారు అసాధారణమైన దేవుణ్ణి విశ్వసించారు, ఈ విశ్వాసమే వారి జీవితములోని కష్టాలను విజయముతో నడిపించటానికి వీలు కల్పించింది.

నిరుత్సాహము, ఓటమి లేదా నిరాశ సమయాల్లో యేసుపై నిజముగా ఆనుకొని ఉన్నప్పుడు హెబ్రీయుల పత్రిక గొప్ప పుస్తకాల్లో ఒకటిగా నున్నది. దీనిని చదివేటప్పుడు, చరిత్ర మరియు జీవితాన్ని దేవుని కోణము నుండి చూస్తాము. మనలను వెనుకకు తీసుకోకుండా పూర్తిగా క్రీస్తుకు మనలను మనమే సమర్పించుకుందాము! మనము వెలిచూపుతో కాకుండా విశ్వాసము ద్వారా నడవడమును ఎంచుకుందాము. యేసు క్రీస్తు నందు విశ్వసించేవారు ఈ ప్రత్యేకమైన ఎంపిక ద్వారా మన సృష్టికర్త అయిన దేవునితో నిత్యత్వములోనికి ప్రవేశిస్తారు.

# హెబ్రీయులకు వ్రాసిన పత్రిక :

# విశ్వాసమును కాపాడుకోవడము

## మొదటి పాఠము : 1 మరియు 2 అధ్యాయములు

**పాఠ్యాంశ వాక్యము** : మన ప్రవక్త, ప్రాయశ్చిత్తమైన యాజకుడు మరియు నిత్యత్వము యొక్క రాజ అయిన యేసు మాట వినవలయును.

**మొదటి రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 1:1-4 వరకు అధ్యయనము చేయగలరు**

1. పూర్వ కాలమందు దేవుడు మనతో ఎలా మాట్లాడాడు?

2. ఆయన ఈ దినములలో మనతో ఎలా మాట్లాడుచున్నాడు?

3. కుమారుడు (యేసు) చేసే కొన్ని పనులు ఏమిటి?

4. యేసు "దూతల కంటె కొంచెము తక్కువవాడుగా" చేయబడినప్పుడు, అతను మానవజాతి కొరకు ఏమి చేశాడు? (2:9-10)

**రెండవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 1:5-14 వరకు అధ్యయనము చేయగలరు**

1. 8-13 వచనాల నుండి మనము యేసు గురించి ఏమి నేర్చుకుంటున్నాము?

2. దేవదూతలు ఎవరిని ఆరాధిస్తారు (6 వ వచనము)?

3. దేవదూతలు ఏమి చేస్తారు? 7 మరియు 14 వ వచనాలలో వాటిని ఏమని పిలుస్తారు?

**మూడవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 2:1-13 వరకు అధ్యయనము చేయగలరు**

1. ఇక్కడ 1 వ హెచ్చరిక ఏమిటి?

2. దేవుడు తన కుమారుడిని ఏఏ విధాలుగా ధృవీకరించాడు (3-4 వ వచనములు)?

3. 11 వ వచనములో యేసు మనలను ఏమని పిలుస్తున్నాడు?

**నాలుగవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 2:14-18 వరకు అధ్యయనము చేయగలరు**

1. యేసుక్రీస్తు మరణము పొందినప్పుడు మనము ఏ శత్రువుల నుండి విముక్తి పొందాము?

2. దేవుడు యేసును భూమిపై మానవుడిగా ఎందుకు పంపాడు?

3. యేసు మన గురించి ఏమి అర్థము చేసుకున్నాడు?

**అయిదవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 2:14-18 వరకు అధ్యయనము చేయగలరు**

1. మన బాధలు, వేదనలు మరియు పరీక్షల గురించి యేసు యొక్క అవగాహన మనకు ఎలా సహాయపడుతుంది?

2. ఈ 2 అధ్యాయములలో ఏ వచనము మీకు ఎక్కువగా ప్రాముఖ్యముగా ఉన్నది? ఎందుకు?

**మన ప్రధాన యాజకుడైన యేసు మన బలహీనతలలో సహాయపడే శక్తిని ఇస్తాడు.**

**ఆరవ రోజు** :

మొదటి పాఠము : **"దేవుడు ప్రత్యక్షపరచిన సత్యము యొక్క ఫలితము విషాదముగా ఉన్నది"**

| | |
|---|---|
| **లేఖన భాగము** | హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 1 మరియు 2 అధ్యాయములు |
| **ప్రాముఖ్యమైన వచనము** | హెబ్రీయులకు 1:1-2 "పూర్వకాలమందు నానాసమయములలోను నానా విధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు 2 ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను." |
| **పాఠ్యాంశ వాక్యము** | మన ప్రవక్త, ప్రాయశ్చిత్తమైన యాజకుడు మరియు నిత్యత్వము యొక్క రాజు అయిన యేసు మాట వినవలయును. |
| **జీవిత సూత్రము** | మన ప్రధాన యాజకుడైన యేసు మన బలహీనతలలో సహాయపడే శక్తిని ఇస్తాడు. |

## సారాంశము:

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక యొక్క ఈ మొదటి వచనములు యేసు దేవుని కుమారుడిగా ఎవరు అనేదానికి చాలా అర్థమైన గొప్ప వ్యక్తీకరణలు. "అతను మనకు దేవుని యొక్క మహిమను మరియు అతని యొక్క గొప్ప పాత్రను వివరించాడు." మనము యేసును చూసేటప్పుడు, ప్రేమ అయిన దేవుడిని మరియు ఆయనకు మనపై ఉన్న ప్రేమను ఆయన చేత సృజించబడిన వారముగా అర్థము చేసుకుంటాము. మన సృష్టికర్త యొక్క సృష్టిని చూస్తున్నప్పుడు, పరిపూర్ణతను బట్టి గల ఆయన దృష్టి మరియు అందము పట్ల ఆయనకున్న ప్రేమను మనము అర్థము చేసుకుంటాము, ఇది ప్రతి జీవితానికి ప్రాముఖ్యత మరియు విలువను ఇస్తుంది. అదే వచనములో, మనము ఈ అద్భుతమైన వివరణ నుండి సిలువకు రక్షణ కార్యమునకు వెళ్తాము. "పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి ..." (3 వ వచనము). క్రీస్తు సిలువపై తనకు తానుగా సర్వ లోక పాపములకు ప్రాయశ్చిత్తముగా అర్పించడము ద్వారా రక్షణను నిత్యజీవాన్ని  సాధించడానికి వచ్చాడు. ఈ ప్రాయశ్చిత్తము పాత నిబంధన యాజక క్రమాన్ని నెరవేర్చినది. తద్వారా యేసు దేవుడిగా పరలోకములో మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను (కీర్తనలు 110: 1 & హెబ్రీయులు 1:13). పాత నిబంధన అంతటా చూసినట్లుగా ఇదియే ఎల్లప్పుడూ దేవుని ప్రణాళికగా ఉన్నది. మత్తయి 5: 17 లో యేసు చెప్పినట్లుగా దేవుని ఈ ప్రణాళికను నెరవేర్చడానికి వచ్చాడు. అతను దావీదు ఇంటిలో ఉన్నవాడు, మెస్సీయ ఎప్పటికీ పరిపాలించేవాడు (2 సమూయేలు 7).

ఇది హెబ్రీయుల పత్రికలోని ఐదు హెచ్చరికలలో మొదటిదానికి మనలను తీసుకువస్తుంది; నిర్లక్ష్యము యొక్క ప్రమాదము. తన కుమారుడైన యేసు ద్వారా మనలను తన దగ్గరకు తీసుకురావడానికి దేవుడు చేసిన అన్నిటి వెలుగులో, తిరస్కరించడము లేదా దూరము చేయడము లేదా ఒకసారి వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొనిపోవడము తీవ్రమైనది. నిజానికి, ఇది ఒక జీవిత మరియు మరణ విషయము. విడిచిపెట్టి కొట్టుకొనిపోయే వారు మరల ఎప్పుడూ క్రీస్తుతో చేరలేరు. బహుశా వారు సత్యాన్ని విన్నారు, కాని వారి జీవితాలపై ఆయనకు అధికారము ఇవ్వడములో నిర్లక్ష్యము చేసి ఉండవచ్చును.

**"యేసు క్రీస్తు ప్రభువు మాత్రమే అన్నింటిపైన ఉన్నాడు."**

# విశ్వాసమును కాపాడుకోవడము

## రెండవ పాఠము : 3 మరియు 4 అధ్యాయములు

**పాఠ్యాంశ వాక్యము** : మన ఎంపిక అనేది అవిశ్వాస తిరుగుబాటులో జీవించడము లేదా విశ్రాంతిపొందుటను నేర్చుకోవడము.

**మొదటి రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 3:1-6 వరకు అధ్యయనము చేయగలరు**

1. ఈ అధ్యాయములో "నమ్మకముగా" అని ప్రతిసారీ కనబడే పదాన్ని సర్కిల్ చేయండి.

2. ఈ వచనములలో యేసును ఏ పదాలు వర్ణించాయి?

3. యేసుపై "మన ఆలోచనలను గురి ఉంచుట లేదా లక్ష్యముంచుట" కొరకైన కొన్ని ఆచరణాత్మకమైన మార్గములు ఏమిటి?

4. 2:18 వైపు తిరిగి చూస్తూ, యేసుపై "మన ఆలోచనలను గురి ఉంచుట లేదా లక్ష్యముంచుట" మనకు ఎప్పుడు అవసరము?

**రెండవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 3:7-19 వరకు అధ్యయనము చేయగలరు**

1. దేవుని స్వరానికి మనము ఎప్పుడు స్పందించాలి?

2. దేవుడు అద్భుతాలు చేయడాన్ని ఇశ్రాయేలీయులు ఎన్ని సంవత్సరాలు చూశారు?

3. వారు అరణ్యములో చూసిన కొన్ని అద్భుతాలు మీకు గుర్తున్నాయా?

4. వారి అవిశ్వాసానికి దేవుడు ఎలా స్పందించాడు?

5. దేవుని నుండి దూరమయ్యే హృదయాన్ని వివరించగలరు

6. మీరు దేవుణ్ణి నమ్మకుండా ఉన్న విషయము ఏదైనా ఉన్నదా?

7. మీ సమూహము మీ కొరకు ఏవిషయములో ఎలా ప్రార్థించగలదు?

**<u>మూడవ రోజు</u>** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 4:1-13 వరకు అధ్యయనము చేయగలరు**

1. ఈ వచనములలో మనకు ఏ హెచ్చరిక ఇవ్వబడినది?

2. ఒక వ్యక్తి దేవుని విశ్రాంతిలోనికి ఎలా ప్రవేశిస్తాడు?

3. దేవుని స్వరానికి మనము ఎప్పుడు స్పందించాలి?

4. “విశ్రాంతి” గురించిన దేవుని వాగ్దానము నీకు ఉన్నదా?

5. ఒక వ్యక్తి దేవుని “విశ్రాంతి” లోనికి ఎలా ప్రవేశిస్తాడు?

**<u>నాలుగవ రోజు</u>** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 4:12-16 వరకు అధ్యయనము చేయగలరు**

1. ఈ వచనముల నుండి దేవుని వాక్య శక్తిని వివరించగలరు?

2. ఏదైనా దేవుని నుండి దాచబడినదా?

**<u>అయిదవ రోజు</u>** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 3 మరియు 4 అధ్యాయములను మరల అధ్యయనము చేయగలరు**

1. యేసుక్రీస్తుతో మీ అన్యోన్యమైన సహవాసమును పెంపొందించుకొనుటకు కొత్తగా మీరు ఏమి నేర్చుకున్నారు?

2. యేసుపై "మన ఆలోచనలను గురి ఉంచుట లేదా లక్ష్యముంచుట" ఎలా సాధన చేస్తారు?

**ఏ పరిస్థితులలోనైనా విశ్వాసపాత్రునిగా పట్టుదలతో ఉండటానికి అవసరమైన విశ్రాంతిని మరియు దయను మనకు ఇవ్వగల క్రీస్తుపై మన దృష్టిని దృడముగా కేంద్రీకరించాలి.**

**<u>ఆరవ రోజు</u>** :

రెండవ పాఠము : "**క్రీస్తు మరియు మోషే**"

| | |
|---|---|
| **లేఖన భాగము** | హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 3 మరియు 4 అధ్యాయములు |
| **ప్రాముఖ్యమైన వచనము** | హెబ్రీయులకు 4:12 ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభ జించునంతమట్టుకు దూరుచు, హృదయముయొక్క తలం పులను ఆలోచనలను శోధించుచున్నది. |
| **పాఠ్యాంశ వాక్యము** | మన ఎంపిక అనేది అవిశ్వాస తిరుగుబాటులో జీవించడము లేదా విశ్రాంతిపొందుటను నేర్చుకోవడము. |
| **జీవిత సూత్రము** | ఏ పరిస్థితులలోనైనా విశ్వాసపాత్రునిగా పట్టుదలతో ఉండటానికి అవసరమైన విశ్రాంతిని మరియు దయను మనకు ఇవ్వగల క్రీస్తుపై మన దృష్టిని దృడముగా కేంద్రీకరించాలి. |

## **సారాంశము**:

3 మరియు 4 అధ్యాయాల ద్వారా రెండు ఆలోచనలు ఉన్నాయి, 3 వ అధ్యాయము మొదటి ఆలోచనతో మొదలవుతుంది, ఇది యేసుపై "మన ఆలోచనలను గురి ఉంచుట లేదా లక్ష్యముంచుట" మరియు చివరి వరకు

నమ్మకముగా ఉండడము. 4 వ అధ్యాయము యొక్క ముగింపు క్రీస్తుపై దృష్టిని సారించినప్పుడు మనము పట్టుదలతో ఉండగల మొదటి ఆలోచనకు తిరిగి నడిపిస్తుంది. "గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము." మన అవసరాలను తీర్చడానికి దేవుడు సరిపోతాడు. అతను మన బలహీనతను అర్థము చేసుకుంటాడు మరియు నమ్మకముగా మనలను తీసుకువెళ్ళగలడు మరియు దానిని చేయుటకు సిద్ధముగా ఉన్నాడు. క్రీస్తు ద్వారా దేవుని కృపపై ఆధారపడేవారు ఇటువంటి పట్టుదలను సాధిస్తారు.

మన విశ్వాస జీవితముములో పట్టుదలతో ఉండటానికి ఈ కఠినమైన పిలుపును చివరి వరకు కొనసాగించుతూ సహించేవారికి విశ్రాంతి అనే వాగ్దానము ఉన్నది. "నేడు, మీరాయన శబ్దమును వినినయెడల, మీ హృదయములనులను కఠినపరచు కొనకుడి ..." (3: 7,15 మరియు 4: 7) మరియు "...తుదమట్టుకు స్థిరముగా చేపెట్టినయెడల" (3: 6,14) అను ఈ రెండు పదబంధాలు ఒకదాని మీద ఒకటి దృడముగా ఉన్నవి. అనేక అద్భుతాలను చూసినను చనిపోయిన మరియు వాగ్దానాలను ఎన్నడూ చూడని ఎడారిలో ఉన్న ఇశ్రాయేలీయుల వలె మనము ఉండకూడదు. దేవుడు చెప్పినట్లు చేయటానికి వారు నిరాకరించారు మరియు వారి హృదయాలను త్రిప్పుకున్నారు (3:10). ఈ కారణముగా, 4 వ అధ్యాయము రెండవ హెచ్చరికతో ప్రారంభమవుతుంది; అవిశ్వాసము యొక్క ప్రమాదము. ఇశ్రాయేలీయులు దేవుణ్ణి నమ్మడానికి నిరాకరించటను బట్టి వాగ్దానము చేసిన భూమిలోనికి వారు ప్రవేశించలేదు, మన నమ్మకము యేసుపై దృష్టిని కేంద్రీకరించకపోతే మరియు స్థిరపడకపోతే మనము కూడా దేవుని విశ్రాంతిలోకి ఇశ్రాయేలీయులవలే ప్రవేశించలేము.

విశ్రాంతి అనేది రక్షణ యొక్క ప్రయోజనము. పాపము యొక్క నియంత్రణ మరియు శిక్ష నుండి విముక్తి పొందినవారికి దేవుని యొక్క ఉద్దేశ్యము. దేవుడు సృష్టిని చేసిన తరువాత ఏడవ రోజు విశ్రాంతి తీసుకొని, ఆయన పరిపూర్ణమైన విజయాన్ని జరుపుకున్నట్లే, మనము దేవునితో మనకున్న సంబంధములో మనకు నిర్ణయించిన పనిని ముగించుటను బట్టి ఆయన కృపలో విశ్రాంతిని పొందుకుంటాము. ఆయనతో మనకున్న అవాంఛనీయ ఐక్యత మనకు సంతృప్తిని ఇస్తుంది, మన స్వీయ ప్రయత్నము మరియు స్వీయ దృష్టిని పూర్తిగా అంతము చేస్తుంది. యేసు ఇలా అన్నాడు, "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతును" (మత్తయి 11:28). ఆ జీవితము ఇప్పుడే ఈ లోకములో మొదలై నిత్యత్వములో శాశ్వతముగా కొనసాగుతుంది. ఈ జీవితములో దేవుడు మనలో ప్రతి ఒక్కరి కొరకు తన ప్రత్యేకమైన సృష్టిని ప్రణాళికను చేసాడు, కావున తన యొక్క ప్రణాళికలో మనము జీవిస్తూ సంతోషముగా ఆయన విశ్రాంతిలోనికి ఆయన కృపను బట్టి వెళ్ళుదాము.

# హెబ్రీయులకు వ్రాసిన పత్రిక :

# విశ్వాసమును కాపాడుకోవడము

## మూడవ పాఠము : 5 మరియు 6 అధ్యాయములు

**పాఠ్యంశ వాక్యము** : మన లంగరు మరియు నిత్యత్వము యొక్క భద్రతయైన దేవుని సత్యాలలో, ఎదగడానికి మనము పిలువబడ్డాము.

**మొదటి రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 5:1-10 వరకు అధ్యయనము చేయగలరు**

1. ప్రధాన యాజకుని పాత్ర యొక్క లక్షణాలు ఏమిటి?

2. 5-10 వచనముల నుండి యేసు ప్రధాన యాజకునిగా ఉండటానికి ఏ వ్యక్తికన్నా ఎక్కువగా అర్హత ఉన్న విషయాలను తెలియజేయండి?

3. యేసును ప్రధాన యాజకునిగా నియమించినది ఎవరు?

**రెండవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 5:10-6:3 వరకు అధ్యయనము చేయగలరు**

1. యేసు తన శ్రమల ద్వారా ఏమి సాధించాడు?

2. మన విధేయతద్వారా ఇతరులకు ఏ ఆశీర్వాదము రావచ్చును?

3. ఆధ్యాత్మికముగా పరిణతి చెందడానికి ఇక్కడ ఉన్న హెచ్చరికను వివరించగలరు.

4. మనము వదిలివేయవలసిన సరళమైన బోధల జాబితాను వ్రాయగలరు.

**మూడవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 6:4-12 వరకు అధ్యయనము చేయగలరు**

1. క్రీస్తును గురించి తెలిసిన తరువాత పడిపోయిన వారి స్థితిని వ్రాయగలరు.

2. 7-12 వచనములలో రక్షణను అనుభవిస్తున్న వారి విషయములను వ్రాయగలరు.

**నాలుగవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 6:11-19 వరకు అధ్యయనము చేయగలరు**

1. దేవుడు తన వాగ్దానములను నెరవేరుస్తాడా (హెబ్రీయులు 10:23 కూడా చూడగలరు)?

2. దేవుని వాగ్దానములను స్వీకరించడానికి మన బాధ్యత ఏమిటి?

3. దేవుడు మనకు మారని ఏ రెండు విషయాలను ఇస్తాడు (12, 15 వ వచనములు)?

4. 19 వ వచనములో "నిరీక్షణ" ని ఏ పదాలు వివరిస్తాయి?

**అయిదవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక  5 మరియు 6 అధ్యాయములను మరల అధ్యయనము చేయగలరు**

1. మీరు మీ విశ్వాసములో వృద్ధిచెందుతున్నారా మరియు పరిపక్వము చెందుతున్నారా?

2. మీరు వృద్ధిచెందాలనుకుంటున్న కొన్ని ప్రాంతాలు తెలియజేయగలరా?

**దేవుని వాగ్దానాలను పట్టుకోవడము ద్వారా, నిత్యత్వము యొక్క ఫలాలను పొందడానికి ఇతరులను మనము ఆశీర్వదిస్తాము మరియు సహాయము చేస్తాము.**

**ఆరవ రోజు** :

మూడవ పాఠము : **"క్రీస్తు మరియు యాజకత్వము"**

| | |
|---|---|
| **లేఖన భాగము** | హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 5 మరియు 6 అధ్యాయములు |
| **ప్రాముఖ్యమైన వచనము** | హెబ్రీయులకు 6:19 "ఈ నిరీక్షణ నిశ్చలమును, స్థిరమునై, మన ఆత్మకు లంగరువలెనుండి తెరలోపల ప్రవేశించుచున్నది." |
| **పాఠ్యాంశ వాక్యము** | మన లంగరు మరియు నిత్యత్వము యొక్క భద్రతయైన దేవుని సత్యాలలో, ఎదుగవలయును. |
| **జీవిత సూత్రము** | దేవుని వాగ్దానాలను పట్టుకోవడము ద్వారా, నిత్యత్వము యొక్క ఫలాలను పొందడానికి ఇతరులను మనము ఆశీర్వదిస్తాము మరియు సహాయము చేస్తాము. |

## సారాంశము:

అయిదవ అధ్యాయము యాజకత్వము యొక్క వివరణతో ప్రారంభమవుతుంది. పాత నిబంధన యాజకులకు గొప్ప విలువ ఉన్నది; వారు దేవునికి మానవుని ప్రతినిధిగా ఉండేవారు. వారు అపరాధము మరియు పాపము యొక్క భారానికి ఉపశమనము కలిగించేవారు. అయినప్పటికీ యేసు యాజకత్వము యొక్క ఉన్నత క్రమము నుండి వచ్చాడు. మొత్తము యాజక వ్యవస్థతో పాటు, ఇశ్రాయేలు ప్రధాన యాజకుడైన అహరోను కంటేను యేసు గొప్పవాడు. పాత నిబంధనలో, దీనిని మెల్కీసెదెకు సూచించాడు. మెల్కీసెదెకు పాత నిబంధన లో చాలా మారులు మర్మమైన వ్యక్తిగా పేర్కొనబడ్డాడు. అతను తండ్రి లేదా తల్లి లేని రాజుగా ఉన్నాడు. అతను యేసు క్రీస్తు యొక్క పోలికగా ఉన్నాడు, యేసు క్రీస్తు శరీరానికి మరియు రక్తానికి సాదృశ్యముగా రొట్టెను మరియు ద్రాక్షారసము ఇవ్వడము ద్వారా అబ్రాహామును బలపరిచాడు. పాత నిబంధనల యొక్క ఈ చిహ్నాలు క్రొత్త నిబంధనలో వాస్తవములుగా ఉన్నాయి. అవి క్రీస్తుయేసులో నెరవేర్చబడినట్లుగా అన్ని విధాలుగా మనము గమనించుతాము.

అయిదవ అధ్యాయము ముగించబడి ఆరవ అధ్యాయము మూడవ హెచ్చరికతో ప్రారంభమవుతుంది; పరిపక్వత లేని ప్రమాదము. 1 కొరింథీయులకు 3: 1-3 అధ్యాయములో పౌలు చెప్పినట్లుగా ఇక్కడ కూడా ఈ పత్రిక రచయిత చాలా తేటగా మాట్లాడాడు. వారు ఆత్మీయముగా అపరిపక్వముగా ఉన్నారనియు మరియు దృడమైన ఆత్మీయ ఆహారాన్ని పొందలేకపోయారనియు తద్వారా ఆత్మీయ ఫలాలను పొందలేరని చెప్పారు. వారు "మంచి మరియు చెడులను గుర్తించలేరు" (5,6). పౌలు శరీరసంబంధమైన జీవితమును గురించి ప్రస్తావిస్తున్నప్పుడు, హెబ్రీయుల రచయిత క్రైస్తవ

మతము యొక్క బాహ్య సాక్ష్యాలను ప్రస్తావిస్తూ నిత్యత్వము యొక్క విలువను కలిగిలేరు అని తెలియజేస్తున్నాడు. అవి విఫలమవుతాయి మరియు అసత్యమైనవి మరియు అవాస్తవాలు అని ఒప్పించుచున్నాడు. యేసు క్రీస్తు గురించి సన్నిహితమైన మరియు జ్ఞానాభివృద్ధి లేకుండా ఉంటే మనము పాటించే అన్ని మతపరమైన సేవలు, క్రియలు మరియు త్యాగాలు అబద్ధమని భావించవచ్చును. యేసుక్రీస్తుపై మాత్రమే నమ్మకము ఉంచకపోతే, క్రైస్తవ మతము యొక్క ఈ బాహ్య సాక్ష్యాలు మనకు ఏ ప్రతిఫలమును ఇవ్వవు. వాస్తవానికి, వారు శపించబడటానికి దగ్గరగా ఉంటారు, మరియు కాల్చివేయబడుతారు (6: 8). నిజమైన విశ్వాసము మరియు పరిపక్వత, మరోవైపు, చివరకు గొప్ప ముగింపునకు నిత్యజీవమునకు తీసుకువెళ్తుంది. మన చుట్టూ ఉన్న ఆధ్యాత్మిక యుద్ధములో శరణార్థులుగా ఉన్న మనకు మన ముందు ఎంతో నిరీక్షణ ఉంది, ఎందుకంటే యేసు మన ముందుగా వెళ్ళాడు మరియు మనకొరకు పరమ ప్రధాన యాజకునిగా మధ్యవర్తిత్వము చేస్తున్నాడు. కాబట్టి తప్పకుండా విజయమును పొందుకుంటాము.

# హెబ్రీయులకు వ్రాసిన పత్రిక :

# విశ్వాసమును కాపాడుకోవడము

## నాలుగవ పాఠము : 7, 8 మరియు 9 అధ్యాయములు

**పాఠ్యాంశ వాక్యము** : యేసు క్రీస్తు రక్తము తండ్రివద్దకు మార్గమును ఏర్పరచినది.

**మొదటి రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 7:1-28 మరియు ఆదికాండము 14:18-20 వరకు అధ్యయనము చేయగలరు**

1. రాజైన మెల్కీసెదెకు (యేసు క్రీస్తు యొక్క దృక్పధములో) గురించి వివరించగలరు.

2. అతని గురించి అంత అసాధారణమైనది ఏమిటి?

3. క్రీస్తును మన యాజకుడిగా వర్ణించే 7: 20-28 లోని పదాలను జాబితా చేయగలరు.

4. క్రీస్తు మీ యాజకుడు మరియు మధ్యవర్తిగా ఉండడమును గురించి మీకు ఏమి అర్థము అయ్యింది ఏమిటి? (రోమా 8:28-29 చూడగలరు)

**రెండవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 7:18-28 వరకు అధ్యయనము చేయగలరు**

1. ధర్మశాస్త్రము మరియు లేవీయుల క్రింద లేనప్పటికీ యేసు ఎందుకు మంచి యాజకుడు?

2. లేవీ యాజకులకు, మన యాజకుడైన యేసుకు మధ్య తేడా ఏమిటి?

3. పాపానికి యేసు ఎన్నిసార్లు బలి అర్పించాలి? ఎందుకు? (2 కొరింథీయులు 5:21)

**మూడవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 8 అధ్యాయమును అధ్యయనము చేయగలరు**

1. ఈ రోజు క్రీస్తు యేసు యొక్క పరిచర్యను మరియు స్థలాన్ని మీరు వివరించగలరా? (నిబంధన అనేది ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తుల మధ్య ఒక ఒప్పందము లేదా వాగ్దానము.)

2. పాత మరియు క్రొత్త నిబంధన యొక్క మార్గదర్శకాలను జాబితా చేయగలరు?

3. మీరు ఏ నిబంధన క్రింద జీవించడానికి ఇష్టపడతారు?

**నాలుగవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 9:1-10 వరకు అధ్యయనము చేయగలరు**

1. పాత నిబంధన క్రింద ఉన్న కొన్ని పరిమితులను పేర్కొనగలరా?

2. మంచి నిబంధన ఏమిటి?

3. క్రీస్తు ప్రవేశించిన గుడారాన్ని వివరించగలరు.

**అయిదవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక  9:11-28 వరకు అధ్యయనము చేయగలరు**

1. మన నిత్యమైన విమోచన యొక్క భద్రత ఏమిటి ?

2. క్రీస్తు రక్తము వలన సంభవించిన కొన్ని ఆత్మీయ ప్రభావములను తెలియజేయగలరు.

3. రక్తము చిందించడము ఎందుకు అవసరము?

4. మనము ఎలా చనిపోతాము?

5. చనిపోయిన తరువాత మానవులందరికీ ఏమి జరుగుతుంది?

**ప్రతిరోజూ దేవునితో అన్యోన్యమైన సహవాసము చేస్తూ, ప్రేమ మరియు దేవుడు కోరుకుంటున్న మంచి పనుల కొరకు మార్గమును పొందుకొనవలయును.**

**ఆరవ రోజు** :

నాలుగవ పాఠము : "**యాజకత్వము, నిబంధన, ప్రత్యక్ష గుడారము మరియు ప్రాయశ్చిత్తము**"

| | |
|---|---|
| **లేఖన భాగము** | హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 7, 8 మరియు 9 అధ్యాయములు |
| **ప్రాముఖ్యమైన వచనము** | హెబ్రీయులకు 9:22 "....... రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును." |
| **పాఠ్యాంశ వాక్యము** | యేసు క్రీస్తు రక్తము తండ్రియైన దేవుని వద్దకు మార్గమును ఏర్పరచినది. |
| **జీవిత సూత్రము** | ప్రతిరోజూ దేవునితో అన్యోన్యమైన సహవాసము చేస్తూ, ప్రేమ మరియు దేవుడు కోరుకుంటున్న మంచి పనుల కొరకు మార్గమును పొందుకొనవలయును. |

## సారాంశము:

ఈ మూడు అధ్యాయాలలో, పాత నిబంధన చిహ్నాల యొక్క అనేక రకాలు లేదా ఛాయారూపకములను మనము క్రొత్త నిబంధనతో అనుసంధానించినప్పుడు స్పష్టముగా తెలుస్తుంది. క్రీస్తు పని మరియు పరిచర్య యొక్క ఆధిపత్యముతో సంబంధము ఉన్నందున మనము ఆరాదన క్రమము, యాజకత్వము, పాత నిబంధన మరియు ప్రత్యక్ష గుడారాన్ని నిశితముగా పరిశీలిస్తాము. ఈ అన్ని విషయాలలో, క్రీస్తు యొక్క "మరియెక్కువైన వాగ్దానాల" (8: 6) ఆధారముగా "మరింత అద్భుతమైన పరిచర్య" గా ఉన్నది.

మెల్కీసెదెకు యొక్క క్రమాన్ని మొదట ప్రస్తావించడము ద్వారా 7 వ అధ్యాయము క్రీస్తు యాజకత్వము యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. మెల్కీసెదెకును గూర్చి ఆదికాండము 14: 18-20, కీర్తనల గ్రంథములో ప్రస్తావించబడినది. ఇది నిజమే, అతను చరిత్రలో నిజమైన వ్యక్తి, షాలేము లేదా యెరూషలేము రాజు (అతని పేరు "సమాధానపు రాజు" అని అర్థము), అతను విజయము తరువాత అబ్రాహామును ఆశీర్వదించాడు మరియు అబ్రాహాము నుండి పదియవవంతు పొందాడు. ఈ విధముగా, అతను అబ్రాహాము కంటే గొప్పవాడు. కానీ, అతని తల్లిదండ్రులు, పుట్టుక మరియు మరణము చరిత్రలో నమోదు చేయబడనందున అతన్ని కాలాతీత యాజకుడిగా కూడా చూశారు. ఈ విధముగా, అతను యూదుల చరిత్రలో "నిరంతర యాజకుడి" గా చూడబడ్డాడు మరియు మెస్సీయ క్రీస్తునకు చారిత్రక సూచనగా మరియు చిహ్నముగా ఉపయోగించబడ్డాడు. యాజకులు అందరూ చనిపోయారు, కాని యేసు శాశ్వతముగా జీవిస్తున్నాడు. అతనికి ప్రారంభము లేదు మరియు నిరంతరముగా జీవిస్తున్నాడు.

అదనముగా, క్రీస్తు యాజకత్వము గొప్పది ఎందుకనగా ఇశ్రాయేలులో ఏ రాజు యాజకుడిగా మరియు రాజుగా ఉండలేడు. యాజకత్వము అహరోను లేదా లేవీయుల నుండి వచ్చినది మరియు యూదా నుండి రాజు వచ్చాడు. కానీ "భౌతిక అవసరాల చట్టము ఆధారంగా కాకుండా, నాశనములేని జీవమునకున్న శక్తి ప్రకారము" (7:16) యేసు యూదా వంశము నుండి వచ్చి మన ప్రధాన యాజకుడు అయ్యాడు. ఒక చారిత్రక గమనిక మరియు సూచనగా, మెల్కీసెదెకుకు తండ్రి లేదా తల్లి కూడా లేరు మరియు అందువల్ల లేవీయుల వంశానికి ఋజువు లేదు.

క్రీస్తు యొక్క ఆధిపత్యము అతని యాజకత్వాన్ని నిరూపించే నిబంధనలో కూడా కనిపిస్తుంది. మోషే నిబంధన తాత్కాలికమైనది మరియు రాతిపై వ్రాయబడినది, కాని క్రొత్త నిబంధన శాశ్వతముగా మరియు మనుష్యుల హృదయాలపై వ్రాయబడినది. " దినములైన తరువాత ఇశ్రాయేలు ఇంటివారితో నేను చేయబోవు నిబంధన యేదనగా, వారి మనస్సులో నా ధర్మవిధులను ఉంచెదను వారి హృదయములమీద వాటిని వ్రాయుదును నేను వారికి దేవుడునై యుందునువారు నాకు ప్రజలైయుందురు" (8:10). ఈ క్రొత్త నిబంధన ద్వారా పాత నిబంధన వాడుకలో లేదని మనము 8:13 నుండి అర్థము చేసుకున్నాము, ఇది యూదుల మనస్తత్వానికి చాలా కష్టమైన అంశము. దేవుడు ఒకసారి తన ప్రజలకు తన ధర్మవిధులను వ్రాశాడు, ఇప్పుడు ఆయన తన ధర్మవిధులను వారిలో వ్రాస్తున్నాడు; అతను తెలుసుకోవడానికి మరియు నమ్మడానికి మనకు అవగాహన ఇస్తున్నాడు, వాటిని నిలుపుకోవడానికి జ్ఞాపకాలను ఇస్తున్నాడు; ప్రేమించే హృదయాలు, వాటిని ప్రకటించే ధైర్యము మరియు వాటిని ఆచరణలో పెట్టే శక్తి. పరిశుద్ధాత్మ యొక్క ప్రవాహము ద్వారా ఇది సాధ్యపడుతుంది.

చివరిగా, క్రీస్తు పరిచర్య భూసంబంధమైన యాజకులందరి కంటే గొప్పది, ఎందుకనగా ఆయన తన ప్రజల కొరకు మధ్యవర్తిత్వము వహించుచూ విజ్ఞాపన చేస్తూ దేవుని సముఖము నందు నిరంతరము జీవిస్తున్నాడు. ఇకపై ఆలయము అవసరం లేదు ఎందుకంటే విశ్వాసియే ఆలయము, దేవుని నివాస స్థలము. ఇప్పుడు మనకు దేవునికి యొద్దకు ప్రవేశము కలదు. మనము ఇక పాపము వలన వేరు చేయబడడము లేదు. యేసు క్రీస్తును అంగీకరించుట ద్వారా మన గత, వర్తమాన మరియు భవిష్యత్తు పాపములు కొట్టివేయబడ్డాయి. మన స్వంత రక్షణను భయముతోను, వణకుతోను కాపాడుకొనవలయును. దేవుని సాన్నిహిత్యాన్ని అనుభవించడానికి మనము ఆధ్యాత్మిక మరియు శాశ్వతమైన జీవితాన్ని ఆస్వాదించవచ్చు (యోహాను 17: 3).

దేవుడు ఇక్కడ భూమిపై స్థాపించిన విషయాలు కేవలము “పరలోకసంబంధమగు వస్తువుల మాదిరి మరియు ఛాయరూపకము” అని అధ్యాయము 8: 4-5 వివరిస్తున్నది. క్రీస్తు పని మరియు పరిచర్య అబ్రాహాము మరియు మోషే ద్వారా స్థాపించబడిన అన్నిటికీ శాశ్వతమైన నెరవేర్పు. అతను ఏకైక పరిపూర్ణ యాజకుడు, అందరికీ ఒకసారి నిత్యమైన విమోచన మరియు లేవీ యాజకత్వము ద్వారా జరిగిన క్రొత్త నిబంధన. మానవ స్వభావములో పరిపూర్ణత కలిగిన దైవిక లక్షణాల పూర్తి స్వరూపమైన యేసు మాత్రమే పరిపూర్ణ దేవుడు. క్రీస్తు మాత్రమే పాపపు మనుష్యులకు మరియు పరిశుద్ధుడైన దేవునికి మధ్య సమాధానమును కలుగజేయగలిగాడు, మనలను తండ్రి దగ్గరకు తీసుకువచ్చాడు. అతను ఎల్లప్పుడూ పూర్తిగా రక్షిస్తాడు మరియు విశ్వాసుల కొరకు విజ్ఞాపన మధ్యవర్తిత్వము కొరకు నిరంతరము జీవిస్తున్నాడు (7:25). క్రీస్తుపై మీకున్న నమ్మకము ద్వారా మీకు దేవునితో ఈ సమాధానము ఉన్నదా?

## హెబ్రీయులకు వ్రాసిన పత్రిక :

# విశ్వాసమును కాపాడుకోవడము

### అయిదవ పాఠము : 10 వ అధ్యాయము

**పాఠ్యంశ వాక్యము** : ధర్మశాస్త్రము మరియు బలుల వ్యవస్థలు యేసు ఉన్నతమైన బలి యొక్క ఛాయారూపకము మాత్రమే, ''అందరికొరకు ఒక్కసారే అర్పించబడెను''.

**మొదటి రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 10:1-10 వరకు అధ్యయనము చేయగలరు**

1. ఇక్కడ ధర్మశాస్త్రమును ఏమని పిలుస్తారు?

2. జంతువుల రక్తము ఎప్పటికీ దేనిని తీసివేయదు?

3. 5-10 వచనములలో చిత్తము అనే పదమును గుర్తించగలరు. ఇక్కడ ఎవరి చిత్తమును గురించి మాట్లాడుచున్నారు? ఇది యేసు గురించి మనకు ఏమి చెబుతుంది?

4. యేసు ఎన్ని మారులు మరణించవలసిన అవసరత వచ్చినది? ఇది మీకు ఏమని అర్థము అయ్యినది?

**రెండవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 10:11-28 వరకు అధ్యయనము చేయగలరు**

1. దేవుడు “మన పాపమును ఇక జ్ఞాపకము చేసుకోడు” అను దానిని గురించి మీరు ఏమనుకుంటున్నారు? (కీర్తనలు103:12 & యిర్మీయా 31:34 కూడా చూడగలరు)

2. మనము ఎంత తరచుగా దేవుని సన్నిధిలోకి రాగలము?

3. ఇది మీకు ఎలా అనిపిస్తుంది? ఈ క్షణమే ఆయనకు కృతజ్ఞతలు చెప్పగలరు!

**<u>మూడవ రోజు</u>** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 10:19-25 వరకు అధ్యయనము చేయగలరు**

1. పరిశుద్ధస్థలము మనకు ఎలా తెరవబడినది?

2. మన మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు క్రీస్తు రక్తముతో శుద్ధి చేయబడినదని ఏ వచనము చెబుతుంది?

3. 23-25 వచనములలో మనకు ఏ సూచనలు ఉన్నాయి?

4. ఈ సూచనలలో ప్రతి ఒక్కటి మీకు వ్యక్తిగతముగా ఏవిధముగా అర్థం అయినదో వివరించగలరు.

**<u>నాలుగవ రోజు</u>** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 10:26-31 వరకు అధ్యయనము చేయగలరు**

1. 26 వ వచనములో ఏ విధమైన పాపమును గురించి మాట్లాడడము జరిగినది, ఈ పాపానికి ఎందుకు బలి లేదు?

2. క్రీస్తును, ఆయన సిలువను తిరస్కరించిన వ్యక్తికి ఏమి జరుగుతుంది? (యోహాను 3:18 కూడా చూడగలరు)

3. క్రీస్తు లేకుండా ఇంకా నశించి పోచున్నవారి కొరకు మీరు ప్రార్థించాల్సిన అవసరము ఉన్నదా? ఎవరిని గురించి ప్రార్థన చేస్తావు ?

**అయిదవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 10 వ అధ్యాయమును అధ్యయనము చేయగలరు**

1. దేవుని ఏ లక్షణము మిమ్ములను ప్రోత్సహిస్తుంది? మీరు వ్యతిరేకత మరియు కష్టాలలో పట్టుదలతో ఉండాలని ఇతరులు మీగురించి ఎలా ప్రార్థించాలి?

**మనము దేవుని దగ్గరికి వచ్చినప్పుడు, ఆయన మాటలను మన పునాదిగా ఉంచుకుంటూ, దేవునితో సమయాన్ని వెచ్చించడానికి, మరింత ప్రేమించడానికి మరియు దేవుని రాజ్యములో లెక్కించబడే మంచి పనులను చేయడానికి ఇతరులను ప్రేరేపిస్తాము.**

**ఆరవ రోజు** :

**అయిదవ పాఠము : " నిరీక్షణ "**

| | |
|---|---|
| **లేఖన భాగము** | హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 10 వ అధ్యాయము |
| **ప్రాముఖ్యమైన వచనము** | హెబ్రీయులకు 10:23 "వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము." |
| **పాఠ్యాంశ వాక్యము** | ధర్మశాస్త్రము మరియు బలుల వ్యవస్థలు యేసు ఉన్నతమైన బలి యొక్క ఛాయారూపకము మాత్రమే, "అందరికొరకు ఒక్కసారే అర్పించబడెను". |
| **జీవిత సూత్రము** | మనము దేవుని దగ్గరికి వచ్చినప్పుడు, ఆయన మాటలను మన పునాదిగా ఉంచుకుంటూ, దేవునితో సమయాన్ని వెచ్చించడానికి, మరింత ప్రేమించడానికి మరియు దేవుని రాజ్యములో లెక్కించబడే మంచి పనులను చేయడానికి ఇతరులను ప్రేరేపిస్తాము. |

## సారాంశము:

క్రీస్తు బలి యొక్క ఉన్నతమును గురించి ఈ పదవ అధ్యాయము వివరించుచున్నది. మొదట, క్రీస్తు బలి ఒక్కసారే మరియు శాశ్వతముగా అర్పించడమైనది. "ఈయనయైతే పాపములనిమిత్తమై సదాకాలము నిలుచు ఒక్క బలిని అర్పించి, అప్పటినుండి తన శత్రువులు తన పాదములకు పాదపీఠముగా చేయబడువరకు కనిపెట్టుచు దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడాయెను" (10:12-13). యేసు వచ్చి, తండ్రి చిత్తానికి లోబడి, తనను తాను బలిగా అర్పించి, మన పాపాన్ని శాపాన్ని తనపై మోసుకొని సిలువపై భరించినప్పుడు, ఆయన పని సమాప్తమైనది మరియు సంపూర్ణమైనది. ప్రజలందరికీ మరియు శాశ్వత కాలానికి యేసు మాత్రమే పరిపూర్ణమైన బలి. 'ఏలయనగా ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము పాపములను

తీసివేయుట అసాధ్యము (10: 4). ఈ పదేపదే అర్పించే బలులు ముందున్న శాశ్వతముగా మరియు పరిపూర్ణమైన బలి యొక్క ఛాయగా మరియు విశ్వాసపు చర్యగా చెప్పవచ్చును, అది మెస్సీయ రాక వైపు చూపిస్తుంది, వాగ్దానము నెరవేర్చబడినది. అతని శరీరము సర్వ మానవుల పాపములకు ప్రాయశ్చిత్తము చేసింది. యేసు తన ఆత్మను సమర్పించడానికి ముందే చెప్పినట్లుగా, అతని పని సిలువ వద్ద "సమాప్తమైనది". ఈ కారణముగా, అతను పరిశుద్ధ స్థలమునకు వెళ్ళాడు మరియు తండ్రి కుడి వైపున కూర్చున్నాడు. (కీర్తన 40: 6-8 చదువగలరు)

రెండవది, క్రీస్తు బలి పాప క్షమాపణను దయచేసి మరియు దేవుని సన్నిధిలో నూతనమైనది మరియు జీవముగలది అయిన మార్గాన్ని తెరిచింది. (హెబ్రీయులు 10: 18-20). తెర క్రీస్తు శరీరానికి చిహ్నముగా ఉన్నది, ఇది విచ్ఛిన్నమైనది మరియు విశ్వాసముతో దేవుని పరిశుద్ధ సన్నిధిలోనికి ప్రవేశించడానికి మనకు మార్గమును తెరచినది. దేవాలయపు తెర రెండుగా చినిగెను (మత్తయి 27:51). ఇది పాత ఆరాధన వ్యవస్థ యొక్క ముగింపు మరియు జీవన ఆశ మరియు సమృద్ధిగల జీవితాన్ని కలిగి ఉన్న గొప్ప వాగ్దానాలతో కొత్త శకము యొక్క ప్రారంభోత్సవాన్ని సూచిస్తుంది (యోహాను 10:10 మరియు 1పేతురు 1: 3). ఈ ఆశీర్వాదాలను స్వీకరించడానికి, మతపరమైన ఆచారాల యొక్క గత వేడుకలు మరియు నమూనాలను వదిలివేయాలి మరియు క్రీస్తు తనకొరకు తన స్వరక్తమిచ్చి సంపాదించిన మనము ఆయన మీద విశ్వాసమును కొనసాగిస్తూ మనము విధేయతతో నడవాలి.

హెబ్రీ పత్రిక యొక్క నాల్గవ హెచ్చరికతో ఈ పదవ అధ్యాయము ముగుస్తుంది; తిరిగి వెనుకతీసే ప్రమాదము! యేసుపై విశ్వాసము ద్వారా దేవునికి దగ్గరవ్వడము అంటే మీ జీవితానికి దేవుని ఉన్నత మరియు సంతోషకరమైన ఉద్దేశ్యములోనికి ప్రవేశించడము, కానీ దేవుని దగ్గరికి రావడానికి నిరాకరించడము అనగా ఆయనకు మరియు ఆయన పూర్తి చేసిన పనికి అవమానము కలిగించుటయే. "కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానముపొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది" (10: 35-36). మన నమ్మకాలలో మనము స్థిరముగా ఉండాలి, మనము చెప్పే మరియు ఆలోచించే వారందరికీ దేవుని వాక్యము మాత్రమే పునాదిగా ఉండాలి. మనము ఒకరినొకరు గౌరవముగా పిలవాలని లక్ష్యముగా పెట్టుకోవాలి (10:24-25). ప్రపంచములో దేవుని ఉద్దేశ్యముతో ముందుకు సాగడానికి మనము ఒకరికి ఒకరు ప్రోత్సహించడము మరియు ఒకరినొకరు పురికొల్పడము అవసరము. బలముగా మరియు భద్రముగా నిలబడటానికి మీకు ప్రతి అవకాశము ఉన్నది. ఈ రోజు మీరు దేవుని దగ్గరికి రావాలని ఎంచుకుంటారా?

# హెబ్రీయులకు వ్రాసిన పత్రిక :

# విశ్వాసమును కాపాడుకోవడము

## ఆరవ పాఠము : 11 మరియు 12 అధ్యాయములు

**పాఠ్యాంశ వాక్యము** : మనము మన యొక్క విశ్వాస జీవితములో ముందుకు సాగడానికి రోజువారీ క్రమశిక్షణ, మన బలహీనతలను బలముగా ఉన్న దేవునికి సమర్పించుకోవడము మరియు విశ్వాస కుటుంబానికి మనలను అంకితము చేసుకోవడము అవసరము.

**మొదటి రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11:1-12 వరకు అధ్యయనము చేయగలరు**

1. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11: 1 లో విశ్వాసము ఎలా నిర్వచించబడినది?

2. విశ్వాసము గురించి ఈ రోజులలో ఉన్న ప్రజలు ఏమి చెబుతున్నారు?

3. 4-12 వచనాల నుండి విశ్వాస వీరులను జాబితా చేయగలరు మరియు ప్రతి ఒక్కరి గురించి ఒక వాస్తవాన్ని వ్రాయగలరు.

**రెండవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11:13-16 వరకు అధ్యయనము చేయగలరు**

1. దేవుని దగ్గరకు రావడానికి మనకు ఏమి కావాలి? (రోమా 5: 1-2, 9-11 కూడా చూడగలరు)

2. ఇట్టి విశ్వాసము గల ప్రజలు మరణించినప్పుడు వారు ఏవిషయమును నమ్మారు?

3. జీవించి ఉన్నప్పుడు వారు తమ దృష్టిని దేనిమీద కేంద్రీకరించారు?

4. పరలోకసంబంధమైన దేశమును కోరుకునేటప్పుడు మీరు భూమిపై పరదేశులుగా లేదా యాత్రికులుగా ఎలా జీవించగలరు?

**మూడవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11:17-40 వరకు అధ్యయనము చేయగలరు**

1. ఈ క్రింది మనుష్యులు దేవుని వాగ్దానాలను విశ్వసించినట్లు ఎలా చూపించారు ?

ఇస్సాకు :

యాకోబు :

యోసేపు :

మోషే :

2. వీరిలో కొందరి పట్ల ఎలా ప్రవర్తించారు మరియు కొందరు ఎలా మరణించారు?

3. పాత నిబంధన క్రింద నివసించిన వారి విశ్వాసము క్రొత్త నిబంధన క్రింద జీవించడానికి మిమ్ములను ఎలా ప్రోత్సహిస్తున్నది?

**నాలుగవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 12:1-3 వరకు అధ్యయనము చేయగలరు**

1. మన ముందు ఉంచిన ఈ పందెములో, మనము వేటిని తిరస్కరించాలి?

2. మనము ఈ పందెములో ఎలా పరుగెత్తాలి ?

3. మన కళ్ళు లేదా మన దృష్టిని ఎక్కడ ఉంచాలి?

**అయిదవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 12:4-29 వరకు అధ్యయనము చేయగలరు**

1. దేవుని క్రమశిక్షణతో ఏ ప్రయోజనాలు వస్తాయి? (4-11 వచనములు చూడగలరు)

2. ఇబ్బందులలో పట్టుదలతో ఉండటానికి క్రైస్తవులు తీసుకోవలసిన చర్యలను తెలియజేయగలరు ?

3. 25 వ వచనములో మనము ఏ హెచ్చరికను చూస్తాము?

4. ఈ ప్రపంచములో ఏవి కదిలింపబడుతాయి?

5. దేవుని సన్నిధిని బట్టి, త్వరలో రాబోతున్న కదిలింపబడని పరలోక రాజ్యమును బట్టి దేవునికి కృతజ్ఞతలు మరియు స్తుతులు తెలియజేయుదుము.

**మనము ఈ లోకమును విడిచిపోయినప్పటికి మన విశ్వాస జీవితాలు ఇంకా మాట్లాడతాయి.**

**ఆరవ రోజు** :

**ఆరవ పాఠము : " విశ్వాసము "**

| | |
|---|---|
| **లేఖన భాగము** | హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11 మరియు 12 వ అధ్యాయములు |
| **ప్రాముఖ్యమైన వచనము** | హెబ్రీయులకు 12:1-2 "ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడ ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనముయొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు." |
| **పాఠ్యాంశ వాక్యము** | మనము మన యొక్క విశ్వాస జీవితములో ముందుకు సాగడానికి రోజువారీ క్రమశిక్షణ, మన బలహీనతలను బలముగా ఉన్న దేవునికి సమర్పించుకోవడము మరియు విశ్వాస కుటుంబానికి మనలను అంకితము చేసుకోవడము అవసరము. |
| **జీవిత సూత్రము** | మనము ఈ లోకమును విడిచిపోయినప్పటికి మన విశ్వాస జీవితాలు ఇంకా మాట్లాడతాయి. |

## సారాంశము:

11 వ అధ్యాయము మనకు ముందుగా వెళ్ళిన పరిశుద్ధుల సాహసోపేతమైన విశ్వాసాన్ని చూచుట ద్వారా "కీర్తిగడించిన విశ్వాసుల భవనము లేదా విశ్వాస వీరులు" అనే పేరుతో ప్రసిద్ధి చెందినది. ఈ అధ్యాయము విశ్వాసము యొక్క నిర్వచనముతో ప్రారంభమవుతుంది; నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది. వారు ఆశించిన వాగ్దానాలను అందుకోకపోయినా పట్టుదలతో ఉన్న నిజమైన హీరోల జీవితాల్లో ఇది ప్రదర్శించబడినందున ఈ ఆలోచన జీవముగా వచ్చినది; వారు – హేబెలు, హనోకు, నోవహు, అబ్రాహాము, శారాయి, ఇస్సాకు, యాకోబు, రాహాబు మరియు ఇంకా ఎంతమందో ఉన్నారు. వారికి వైఫల్యాలు మరియు బలహీనతలు ఉన్నప్పటికీ, హింస మరియు బాధలు ఉన్నప్పటికీ, మరియు భయాలు ఉన్నప్పటికీ వారు దేవుణ్ణి అనుసరించారు మరియు ఆయన మాత్రమే అంతిమ జీవితము అని గట్టిగా నమ్మారు మరియు ఆయనను హృదయపూర్వకముగా వెదికేవారికి ఆయన ప్రతిఫలమిస్తాడు అని నమ్మి వారి విశ్వాస జీవితమును కొనసాగించారు (11: 6). కొందరు కొరడా దెబ్బలు, నిరాశ్రయులయ్యారు, మేకచర్మములను వేసుకొని దాగుకున్నారు (36-38). కొందరు అగ్ని శక్తిని అణచివేసి, కత్తి నుండి

తప్పించుకొని, చనిపోయినవారిని తిరిగి పొందారు (11: 34,35). కానీ అందరూ విశ్వాసముతో మరణించారు, "ఈ దేశమునకు చాలా మంచిది" ఇంకా వారి పరలోకసంబంధమైన దేశమును కోరుకుంటున్నారు (11: 16,38). అందరూ నమ్ముతూ చనిపోయారు! వారు ఇక్కడ భూమిపై పరదేశులు లేదా యాత్రికులుగా ఉంటూ, వారి కోసం సిద్ధం చేసిన నగరములో మంచి వాగ్దత్తదేశములో జీవించారు. కాని వారియొక్క నిజమైన పౌరసత్వము పరలోకమందున్నదని ఎదురుచూస్తూ జీవించారు (ఫిలిప్పీయులు 3:20).

12 వ అధ్యాయము మనలను మరల క్రీస్తు ఆధిపత్యానికి తీసుకువచ్చుచున్నది. అతను అందరికీ రాజు మరియు ఈ ప్రపంచ సృష్టికర్త అయినప్పటికీ, క్రీస్తుకు ఈ లోకములో గొప్ప సౌలభ్యాలు ఇవ్వలేదు. అతనికి అందము లేదా కీర్తి లభించలేదు. ఆనందకరమైన ప్రతిఫలము కొరకు మరణానికి కూడా తనను తాను అర్పించుకున్నాడు. అతను మన కొరకు గొప్ప బాధలను భరించాడు (12: 2-3), తనను తాను తండ్రికి అప్పగించుకున్నాడు మరియు అతను అనుభవించిన శ్రమల ద్వారా విధేయత నేర్చుకున్నాడు (5: 8). మన విశ్వాసానికి కర్త మరియు పరిపూర్ణుడు, కొనసాగించువాడు అయిన క్రీస్తుపై మన దృష్టిని కేంద్రీకరించేటప్పుడు మనము కూడా మనలను తండ్రికి అప్పగించుకోవాలి మరియు ఆయన శిక్షను స్వీకరించాలి. మీరు యేసుపై మీయొక్క దృష్టిని మరియు కీర్తి యొక్క శాశ్వతమైన ఆశను ఉంచుతున్నారా? మీరు మీ విశ్వాసములో పొరపాట్లు చేసే విషయాలను తిరస్కరిస్తున్నారా? మీ జీవితము లో దేవుడు మిమ్ములను పిలిచిన పిలుపునకు మీరు ఉద్దేశ్యముతో మరియు విధేయతతో ముందుకు వెళ్తున్నారా? మీరు తిరస్కరించవలసిన ఈ ప్రపంచంలోని విషయాలను, మీరు మోసపోయే విషయములను తెలియజేయమని దేవుడిని అడుగవలయును. ఈ పందెములో మీరు ఇతరులకు ఎటువంటి సహాయము చేయవచ్చును?

12 వ అధ్యాయము అయిదవ మరియు చివరి హెచ్చరికతో ముగుస్తుంది; దేవుణ్ణి తిరస్కరించే ప్రమాదము. "మీకు బుద్ధిచెప్పుచున్నవానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి. వారు భూమిమీదనుండి బుద్ధిచెప్పిన వానిని నిరాకరించినప్పుడు తప్పించుకొనకపోయినయెడల, పరలోకమునుండి బుద్ధిచెప్పుచున్న వానిని విసర్జించు మనము తప్పించుకొనకపోవుట మరి నిశ్చయముగదా" (12:25) . ఇది నిర్గమకాండము 19 లోని పాత నిబంధన యొక్క ప్రస్తావనను సూచిస్తుంది, అక్కడ దేవుడు సీనాయి పర్వతము మీదకు వచ్చి భయపడిన ఇశ్రాయేలు ప్రజలకు తన ఆజ్ఞలను ఇచ్చాడు. 18-24 వచనములలో మనము భూసంబంధమైన పాత నిబంధన కొరకు సీనాయి పర్వతము వద్దకు రాలేదని యేసు మనకు పరలోకము యొక్క తలుపులు తెరిచాడు అని తెలియజేస్తున్నది. అందువలన, పరిశుద్ధ జీవితాలను గడపడానికి మనకు మార్గాలను అందించిన పరిశుద్ధమైన దేవుని నుండి మనము కదిలించబడలేని రాజ్యాన్ని వారసత్వముగా పొందాలి. యేసు క్రీస్తు ద్వారా తీసుకువచ్చిన క్రొత్త నిబంధన లోని అన్ని వాగ్దానములు, మనలను నిరాశలను ఎదుర్కోవటానికి, కష్టాలను ఎదుర్కోవటానికి, ప్రలోభాలను ఎదిరించడానికి మరియు ఆశ మరియు ఆనందాన్ని పొందటానికి మనకు అంతర్గత బలమును ఇచ్చుచున్నవి. కావున "కాబట్టి వడలిన చేతులను సడలిన మోకాళ్లను బలపరచుడి. మరియు కుంటికాలు బెణకక బాగుపడునిమిత్తము మీ పాదములకు మార్గములను సరాళము చేసికొనుడి" (12:12-13). ఇతరులు మీ జీవితాన్ని చూస్తున్నారు, గమనిస్తున్నారు మరియు మీ నమ్మకమైన విశ్వాస క్రియలు ప్రతి తరానికి మారని వాడిగా ఉండే నిజమైన మరియు సజీవమైన దేవుణ్ణి నమ్మకముగా అనుసరించడానికి ఇతరులను ప్రోత్సహించడానికి దోహదపడుతాయి.

# హెబ్రీయులకు వ్రాసిన పత్రిక :

# విశ్వాసమును కాపాడుకోవడము

## ఏడవ పాఠము : 13 వ అధ్యాయము

**పాఠ్యంశ వాక్యము** : ప్రార్థనలో వాగ్దానాలను ఎత్తిపట్టుట ద్వారా దేవుని చిత్తమును నెరవేర్చడానికి మనకు అవసరమైన శక్తిని అందించును.

**మొదటి రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 13:1-16 వరకు అధ్యయనము చేయగలరు**

1. మీరు ఈ క్రింది పనులను ఆచరణలో ఎలా పెట్టవచ్చును :

a) ప్రేమను వ్యక్తపరచుట (1-3 వచనములు) :

b) నిష్కల్మషముగా ఉండుట (4 వ వచనము) :

c) నమ్మకముగా ఉండుట (7-12 వచనములు) :

d) ధైర్యముగా ఉండుట (13-14 వచనములు) :

e) స్తుతియాగము (15-16 వచనములు) :

**రెండవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 13 వ అధ్యాయమును అధ్యయనము చేయగలరు**

1. ఈ అధ్యాయములోని అనేకమైన వాగ్దానములను వ్రాయగలరు?

2. మన శాశ్వతమైన నివాసము ఎక్కడ ఉన్నది?

3. 17 వ వచనములో ఎలాంటి నాయకులను ప్రస్తావించారు?

**మూడవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 13:19-21 వరకు అధ్యయనము చేయగలరు**

1. మీరు ఇతరుల కొరకు ప్రార్థించగల ప్రార్థన ఇదేనా?

2. ఈ ప్రార్థనలో దేవుని యొక్క ఏ లక్షణములు ప్రస్తావించబడినవి?

3. యేసుకు ఏ పేరు ఇక్కడ ఉపయోగించబడినది?

4. గొర్రెల కాపరి తన గొర్రెలను ఎలా చూసుకుంటాడు?

5. మనలో ప్రతి ఒక్కరిని ఆయన చిత్తాన్ని చేయడానికి ఎవరు సన్నద్ధము చేస్తారు?

6. ఇది మిమ్ములను ఎలా ప్రోత్సహించుచున్నది?

**నాలుగవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 13:22-25 వరకు అధ్యయనము చేయగలరు**

1. తిమోతి గురించి ఇక్కడ ఏ శుభవార్త ఉన్నది?

2. ఇతర విశ్వాసులతో పంచుకోవడానికి మీకు శుభవార్త ఉన్నదా? దానిని వ్రాయుము

**అయిదవ రోజు** :

**హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11-13 అధ్యాయములను మరల అధ్యయనము చేయగలరు**

1. యేసు గురించి మరియు మీ జీవితములో ఆయన చేసిన పని గురించి హెబ్రీయుల ద్వారా ఏమి నేర్చుకున్నారో వ్రాయగలరు.

2. ఇతరులు మీ కొరకు ఎలా ప్రార్థించాలని మీరు కోరుకుంటారు?

**మనము నిత్యత్వముపై దృష్టి ఉంచుచున్నప్పుడు, మన చిత్తము మీద ఆయన తన చిత్తమును నెరవేర్చడానికి దేవుడు మనకు సహాయము చేస్తాడు.**

**ఆరవ రోజు** :

**ఏడవ పాఠము : " ప్రేమ "**

| | |
|---|---|
| **లేఖన భాగము** | హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 13 వ అధ్యాయము |
| **ప్రాముఖ్యమైన వచనము** | హెబ్రీయులకు 13:8 "యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును." |
| **పాఠ్యాంశ వాక్యము** | ప్రార్థనలో వాగ్దానాలను ఎత్తిపట్టుట ద్వారా దేవుని చిత్తమును నెరవేర్చడానికి మనకు అవసరమైన శక్తిని అందించును. |
| **జీవిత సూత్రము** | మనము నిత్యత్వముపై దృష్టి ఉంచుచున్నప్పుడు, మన చిత్తము మీద ఆయన తన చిత్తమును నెరవేర్చడానికి దేవుడు మనకు సహాయము చేస్తాడు. |

## సారాంశము:

ప్రేమ గలిగిన జీవితాన్ని గడపాలని హెబ్రీయుల పత్రిక యొక్క చివరి అధ్యాయము వరుస ఉపదేశాలతో ముగించబడినది. మనము సహోదర ప్రేమ కలిగి యుండడము, ఆతిథ్యము చూపించడము, అవసరములో ఉన్నవారిని ఆదుకోవడము. మనము నమ్మకమైన మరియు అంకితమైన జీవిత భాగస్వాములుగా ఉండవలయును. మనము దేవుడు మన అవసరతలను సమకూర్చుతాడు అనుటయందు విశ్వాసముంచి దురాశ మనలను ఏలుటకు అనుమతించకూడదు. మన నాయకులను గౌరవించడము, క్రీస్తు యొక్క సరళమైన బోధలకు కట్టుబడి ఉండడము, ఆయనను నిరంతరము స్తుతించడము మరియు ప్రార్థన చేయడము నందు కొనసాగవలయును.

ఈ హెబ్రీయుల పుస్తకము ఓర్పుకు పిలుపుగా నున్నది. దీని రచయిత హెచ్చరికలు మరియు ఆవశ్యకతలను తెలియజేసాడు: “దేవుని వాక్యానికి చాలా శ్రద్ధచూపడము” (2: 1), “జాగ్రత్తగా శ్రద్ధ వహించుట ద్వారా విడిచిపెట్టి కొట్టుకొనిపోలేము” (2: 1-4), “మన ఆలోచనలను యేసుపై లక్ష్యముంచవలయును”(3: 1), “మనలో ఎవరును పాపము చేయువారును, అవిశ్వాస హృదయము గలవారును, పాపము యొక్క మోసానికి ఎవరూ కఠినపడకుండా చూసుకోవలయును” (3: 12-19), “మనము పడిపోకుండా జాగ్రత్తపడవలయును” (4:1-3), “ఆ విశ్రాంతిలోనికి ప్రవేశించడానికి అన్ని ప్రయత్నాలు చేయవలయును” (4:11), “మనము కొనసాగించే విశ్వాసాన్ని గట్టిగా పట్టుకుందాము .. కృపాసింహాసనాన్ని చేరుకుందాము” (4: 14-16 ), “క్రీస్తు గురించిన ప్రాథమిక బోధలను వదిలి పరిపక్వతలోనికి వెళ్ళుదాము” (6: 1-3), “మన నిరీక్షణను సురక్షితముగా ఉంచడానికి చివరివరకు అదే శ్రద్ధను చూపించుదాము” (6: 11-12), “మనము దేవుని దగ్గరికి వెళ్ళుదాము” (10: 19-39),” మన కొరకు కేటాయించిన పందెములో పట్టుదలతో పరుగెత్తుదాము” (12: 1). “మనము నిరంతరము దేవునికి స్తుతి యాగము అర్పించుదాము” (13: 15-16). బలి గురించిన చివరి సూచన ఇక్కడ చేయబడినది. మనకు “స్తుతి యాగము, పంచుకోవడము మరియు మంచి చేయడము” మాత్రమే మన ముందు ఉన్నది, ఎందుకనగా క్రీస్తు అవసరమైనవన్నీ సాధించాడు. త్యాగము, బలి అనగా విధేయత చూపించడము, దేవుణ్ణి గౌరవించటానికి ప్రేమను వ్యక్తపరిచే క్రియలతో మన జీవితాన్ని అర్పించుటయే. మనము అందించే ప్రతి దానిని స్వీకరించుటకు ఆయన మాత్రమే అర్హుడు. ఆయనను స్తుతించుడి !

హెబ్రీయుల పత్రికను ఇష్టముగా, ఆత్రుతగా చదివే అవకాశాన్ని తీసుకోగలరు! పాత నిబంధన పరిశుద్ధుల ద్వారా దేవుడు తన గురించి చెప్పిన విషయములను ప్రత్యేకముగా తెలియజేయుచున్నది. ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై ఉండుటకు మనకు లభించిన గొప్ప హక్కును అభినందించడానికి ఇది మనకు సహాయపడుతుంది. ఇది కృప యొక్క గొప్ప రహస్యాన్ని పెద్దదిగా చేస్తున్నది. పరిశుద్ధుల శాశ్వతమైన సమాజములో సభ్యునిగా, మనయొక్క నిరీక్షణ శాశ్వతముగా భద్రముగా ఉందని, మన జీవితము ఆయన ఉద్దేశ్యములో భాగమని సంతోషించవచ్చును. వీటన్నిటికీ కారణమైన వ్యక్తి, మన గొప్ప రక్షకుడు, సృష్టికర్త, అన్నిటినీ కాపాడుకునేవాడు, మన పాపాలన్నిటినీ పరిశుద్ధపరచువాడు, మరియు తండ్రి మహిమ, ఘనత, ప్రభావము మరియు కీర్తిని వెల్లడించేవారు అయిన యేసు క్రీస్తును చూద్దాము. స్పష్టమైన మనస్సాక్షి మరియు పవిత్రమైన భయముతో ఆయన దగ్గరికి మనము వెళ్ళే ఆ గొప్ప ధన్యతను అనుభవించుదాము.